# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 135 ప్రకాశం, శనివారం 14- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349






క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ చింతల గ్రామంలో రాములవారి దేవస్థానం దగ్గర గత 15 సంవత్సరాలనుంచి శివరాత్రి టైంలో 7 రోజులు శివ భక్తులకి శివ స్వాములకు యాత్రికులకు వెన్న శ్రీధర్ రెడ్డి వారి బృందం ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం సాయంత్రం టిఫిన్ ఏర్పాటు చేస్తున్నారు దీనిలో భాగంగా తూర్పు వీధి మహిళ బృందం గత వారం నుంచి మార్కాపూర్ నుంచి చింతలకు వెళ్లి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు వారికి వేన్నా శ్రీధర్ రెడ్డి బృందం ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. తదితరులు పాల్గొన్నారు...

## జాబ్ మేళాలో బారులు తీరిన నిరుద్యోగ యువతి యువకులు..



క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా.... ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మినీ జాబ్ మేళా ను మార్కాపురం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి యువతి,యువకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు డీమార్ట్, క్రెడిట్ కార్డ్స్, తో పాటు పలు ప్రైవేట్ కంపెనీ లు పాల్గొని యువతీ,యువకుల కు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు ఏర్పాటు చేసి నిరుద్యోగ, యువతి, యువకుల కు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు తెలిపారు....

## ఐఎఫ్ఆర్‌కు ఏర్పాట్లు



విశాఖపట్నం, ఫిబ్రవరి 13 తూర్పు నౌకాదళం విశాఖలో నిర్వహించే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్)కు ఏర్పాట్లు వంవమ్మరంగా సాగుతున్నాయి. ఆర్కే బీచ్‌లో 19న నిర్వహించే సాహస విన్యాసాలు, సిటీ పరేడ్ కోసం గ్యాలరీల నిర్మాణ పనులు వేగవంతం చేశారు. సమీక్షకు హాజరయ్యే యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు వివిధ దేశాల నుంచి ఒక్కొక్కటిగా విశాఖ చేరుతున్నాయి. శుక్రవారం ఒక్కరోజే 15కు పైగా యుద్ధ నౌకాలు విశాఖ తీరానికి చేరువగా హార్బర్ వైపు వెళుతూ కనిపించాయి. సాహస విన్యాసాల రిహార్సల్స్ కూడా మొదలయ్యాయి. శుక్రవారం సాయంత్రం జెట్ ఫైటర్లు ఝూంకారం చేస్తూ గగనతలంలో విహరించాయి. నిఘా విమానాలు వెలుగులు విరజిమ్మాయి. చేతక్ హెలికాప్టర్ రక్షణ చర్యల్లో పాల్గొంది.

## వైఎస్ షర్మిల ఉపాధి హామీ పరిరక్షణ ఉద్యమం..




క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.....తర్లుపాడు మండలం తుమ్మలచెరువు లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు. వైఎస్ . షర్మిల కాంగ్రెస్ జిల్లా నేత షేక్ సైదా మరియు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు... ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమం ఆమె మాట్లాడుతూ....

చట్టం ద్వారా జరిగే నష్టాలను ప్రజలకు వివరించిన వైయస్ షర్మిల... ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు 100 రోజుల పని దినాలు కల్పించడం లో ప్రస్తుత ప్రభుత్వం విఫలం...

అర్హత కలిగిన పేదలకు జాబ్ కార్డులు ను తొలగించిన ప్రభుత్వాలు...

మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని, కాంగ్రెస్ చేపట్టిన పరిరక్షణ ఉద్యమానికి మద్దతు ఇవ్వలని ప్రజలను కోరిన షర్మిల...

## ప్రతి రైతుకి రైతు గుర్తింపు కార్డు



వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,మండలంలోని రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతు గుర్తింపు కార్డు కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి కె .వి శేషారెడ్డి అన్నారు. మండలంలోని శాఖవరం లో రైతు సేవ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసారు . వ్యవసాయ సిబ్బంది ద్వారా జరుగుతున్న అగ్రి స్టాక్ రైతు గుర్తింపు కార్డు నమోదు ని పరిశీలించారు. మండలంలో సుమారు 1800 మంది రైతులకు గుర్తింపు కార్డు నమోదు పెండింగ్ లో ఉన్నాయని వాళ్ళ పేర్లు ప్రతి రైతు సేవాకేంద్రం లో ప్రదర్శించారని తెలియచేసారు. మండలంలోని ప్రజానాయకులు, రేషన్ షాప్ డీలర్లు స్వర్ణ గ్రామ సిబ్బంది రైతులందరికీ ఈ విషయాన్నీ విసృతముగా తెలియచేసి ప్రతి రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా చేయాలనీ కోరారు.

## దత్తత్రి స్వామిని దర్శించూకున్న సబ్ కలెక్టర్ డి.హిమా వంశి



లింగ సముద్రం క్రైశీ కౌంటర్ ప్రతినిధి,మండలము లోనిమొగిలిచెర్ల శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరమును సబ్ కలెక్టర్ డి. హిమా వంశీ శుక్ల వారం దర్శించారు. మహాశివరాత్రి ఏర్పాట్ల గురించి మందిర వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ తో చర్చించి.శ్రీ మహా శివరాత్రి నాడు వచ్చే భక్తులకు యే విధమైన అసౌకర్యం కలుగకుండా తీసుకోవలిసిన జాగ్రత్త లను గురించి ఆయన వివరించారు.ఆయనవెంట తహసీల్దారు హనుమాయమ్మ ఎస్ఐ రాంబాబు వున్నారు.

## ఎపి సెక్రటేరియట్ అసోసియేషన్ రామకృష్ణ ను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి



క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ఏపీరాష్ట్రసచివాలయంలో జీ. రామకృష్ణను శుక్రవారం కలిసి సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనను అభినందించారు. ఉద్యోగులకు అండగా నిలుస్తూ వారికి ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.

## మొబైల్ టెక్నీషియన్స్ కు నివేశ స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే ఇంటూరి కు వినతి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ బాధ్యులకు నివేశన స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ పరంగా సబ్సిడీ రుణాలను అందించి, తమ వ్యాపారాలకు చేయూతనివ్వాలని, శుక్రవారం ఆంధ్రప్రదేశ్ విధానసభ ప్రాంగణంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ను షేక్ సలాం ఆధ్వర్యంలో కందుకూరు మొబైల్ అసోసియేషన్ బాధ్యులు కలిశారు.వీరి విన్నపం పట్ల ఆయన సానుకూలంగా స్పందించార నీ మొబైల్ అసోసియేషన్ తెలిపారు


తమ ఆగమనం పట్ల ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆనందాన్ని వ్యక్తం చేసి, విధానసభ ప్రాంగణంలోనికి ఆహ్వానించారనీ షేక్ సలాం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి కు వారు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు.

## మంత్రి లోకేశ్ ఆత్మీయ విందు



క్రైం కౌంటర్ న్యూస్ : అనకాపల్లి, ఫిబ్రవరి 13 తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ శుక్రవారం రాత్రి ఉండవల్లిలోని తన నివాసంలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులకు, వారి కుటుంబ సభ్యులకు విందు ఇచ్చారు. ప్రత్యేక ఆహ్వానం మేరకు తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరినీ లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు గతంలో వివిధ సందర్భాల్లో ఇచ్చిన వినతుల పరిష్కారం ఏ దశలో ఉన్నాయో లోకేశ్ వివరించారు. అందరూ ఒకచోట కూర్చొని కొద్దిసేపు సరదా సంభాషణలతో గడిపారు. అనంతరం అంతా కలిసి విందు ఆరగించారు. ప్రజా ప్రతినిధుల కుటుంబ సభ్యులకు మంగళగిరి చేనేత చీరలను లోకేశ్ బహూకరించారు. ఆత్మీయ సమావేశం ముగిసిన తరువాత అందరినీ గేటు వరకు సాగనంపారు. లోకేశ్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ సీఎం రమేశ్, మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కేఎస్ఎన్ఎస్ రాజు, కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేశ్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.

## కాలువ వారి పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న .. యారవ శ్రీనివాస్, బొల్లా నరసింహారావు





పామూరు, ఫిబ్రవరి 13, క్రైం కౌంటర్ కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కటికందపల్లి గ్రామ వాస్తవ్యులు కాలువ సూరిబాబు శ్రీమతి రాజేశ్వరి దంపతుల కుమార్తె పామూరు మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు మేనకోడలు నవదీపిక పుష్పాలంకరణ వేడుక వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ పుష్పాలంకరణ వేడుకలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, పామూరు మండలం టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు , ఇర్రి కోటిరెడ్డి , నీరుకట్టు నాయబ్ రసూల్, పిడుగు శ్రీనివాసులు లు పాల్గొని వ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించారు.

# విలీనంపై సందిగ్ధం

**సూత్రప్రాయంగా అంగీకారం**

**...అయితే తాజాగా జనాభా లెక్కల సేకరణకు షెడ్యూల్ విడుదల**

**ఆ ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ స్థానిక సంస్థల మౌలిక స్వరూపం మార్చవద్దంటూ కేంద్రం ఆదేశాలు**

**మరోవైపు పంచాయతీ ఎన్నికలకు ఓటర్ల జాబితాలు తయారీ**

**అందువల్ల ఇప్పట్లో విలీనం సాధ్యం కాకపోవచ్చునంటున్న అధికార వర్గాలు**

క్రైం కౌంటర్ న్యూస్ : విశాఖపట్నం మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో నాలుగు గ్రామీణ మండలాల విలీనంపై సందిగ్ధం నెలకొంది. ప్రస్తుతానికి ఆ అవకాశం లేనట్టేనని అధికార వర్గాలు చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా జనగణనకు కేంద్రం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. జనగణన పూర్తయ్యేంత వరకూ స్థానిక సంస్థల మౌలిక స్వరూపంలో మార్పులు ఉండరాదని కేంద్రం పేర్కొనడంతో జీవీఎంసీలో నాలుగు గ్రామీణ మండలాలు విలీనానికి తాత్కాలికంగా బ్రేక్ పడిందనే వాదన వినిపిస్తోంది.

జిల్లాలో ప్రస్తుతం 11 మండలాలు ఉండగా, అందులో ఏడు పూర్తిగా జీవీఎంసీ పరిధిలోకి వస్తాయి. ఇక మిగిలిన నాలుగింటిలో ఆనందపురం, పద్మనాభం మండలాలు పూర్తిగా, భీమిలి, పెందుర్తి మండలాలు సగం గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయి. ఈ నాలుగింటిని గ్రామీణ మండలాలుగా అధికారులు గుర్తించారు. నాలుగు గ్రామీణ మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలని కూటమి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. పెందుర్తి, భీమిలి నియోజకవర్గాల్లో సగం జీవీఎంసీలో, మరో సగం గ్రామీణ ప్రాంతంగా ఉండడంతో పాలనాపరమైన ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. ఈ ఏడాది మార్చి 18వ తేదీతో జీవీఎంసీ పాలకవర్గం గడువు ముగుస్తుందని, ఆ తరువాత నాలుగు గ్రామీణ మండలాల్లోని 79 పంచాయతీలను విలీనం చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. అందుకు సీఎం కూడా సూత్రప్రాయంగా అంగీకరించారు.

ఇక్కడ వరకు బాగానే ఉన్నా

దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ వచ్చే ఏడాది అంటే 2027 మార్చి నెలాఖరు వరకు సాగుతుంది. ఆ తరువాత జిల్లాల వారీగా లెక్కలను అధికారికంగా ప్రకటిస్తారు. సాధారణంగా జనగణన జరిగే సమయంలో జిల్లాలో మార్పులు చేయరు. అదేవిధంగా షెడ్యూల్ ప్రకటించిన తరువాత నగరాలు, పట్టణాల్లో సమీపంలో ఉన్న గ్రామ పంచాయతీలను విలీనం చేయరాదని కేంద్రం ఇటీవల సర్క్యులర్ జారీచేసింది. గ్రామాలు, పట్టణాలు, నగరాల మౌలిక స్వరూపం మార్పులు చేయడంపై నిషేధం విధించింది. ప్రస్తుతం ఉన్న సరిహద్దుల మేరకు జనాభా లెక్కల సేకరణ చేపట్టాలని సూచించింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని నాలుగు మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలంటే వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు ఆగాల్సిందే. అప్పటి వరకు, నాలుగు మండలాల్లోని 79 పంచాయతీలు, జీవీఎంసీకి ఎన్నికలు నిర్వహించకుండా వాయిదా వేస్తారా?...అనేది చూడాలి. వచ్చే నెల తొమ్మిదో తేదీన పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు విడుదల చేయాలని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. అందుకు అనుగుణంగా త్వరలో ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేస్తే పంచాయతీలకు ఎన్నికలు జరిగిపోతాయి. ఒకసారి ఎన్నికలు జరిగి పాలక వర్గాలు ఏర్పాటైతే ఐదేళ్ల వరకు ఆయా పంచాయతీల మౌలిక స్వరూపాల్లో మార్పులు ఉండవు. నాలుగు గ్రామీణ మండలాలను విలీనం చేసిన తరువాతే జీవీఎంసీకి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తే వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకూ ఆగాల్సి ఉంటుంది.






క్రైమ్ కౌంటర్ న్యూస్....

బాలింతలు,తల్లులు నాణ్యమైన ఆహారం తీసుకోవాలి.

రక్తహీనత పై తల్లులు అవగాహన కలిగి ఉండాలి.

ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి.

గాజువాక,విశాఖపట్నం.

తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని,ప్రతి,మహిళ, తల్లి,బాలింతలు తప్పకుండా నిత్యం నాణ్యమైన ఆహారం తీసుకునేందుకు శ్రద్ధ వహించాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పెర్కోన్నారు.

ప్రపంచ అనీమియా అవేర్‌నెస్ డే సందర్భాన్ని పురస్కరించుకుని, లీ ఫార్మా లిమిటెడ్ మరియు లీ హెల్త్ డొమైన్ సంయుక్తంగా అగనంపూడి అంగన్‌వాడీ కేంద్రంలో రక్తహీనతపై అవగాహన సదస్సును నిర్వహించాయి.

ఈ కార్యక్రమంలో ప్రధానంగా గర్భిణీలకు మరియు బాలింతలకు వారి మాతృత్వ ప్రయాణంలో తోడ్పడే సమతుల్య ఆహారం, ఐరన్ మరియు కాల్షియం అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం 50 మంది గర్భిణీలు మరియు బాలింతలకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో లీ ఫార్మా డైరెక్టర్

అళ్ళ లీలా రాణి మాట్లాడుతూ ప్రతి తల్లి,బాలింత నాణ్యమైన ఆహారం తీసుకోవడంలో శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో

క్యాంప్ కోఆర్డినేటర్లు జయలక్ష్మి, సరోజిని,

న్యూట్రిషనిస్టు (పోషకాహార నిపుణులు)మాధురి,క్రాంతి కుమారి

, జి.ఎన్.ఎమ్ భాగ్యలత

సర్వహిత ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గజేంద్రరావు,

ఐ.సి.డి.ఎస్ ఇన్‌ఛార్జ్ చెల్లయ్యమ్మ అగనంపూడి సెక్టార్

లీ టీమ్ మరియు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు......

# పశువుల మాఫియా

**జిల్లా నుంచి కేరళ, తమిళనాడుకు అక్రమ రవాణా**

**పశువుల సంతల్లో పనిచేసే కూలీల ఆధార్‌కార్డులు దుర్వినియోగం**

**ఇదేమిటని ప్రశ్నిస్తే.. బెదిరింపులు**

**మాఫియాపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీకి బాధితుల ఫిర్యాదు**




క్రైం కౌంటర్ న్యూస్ : నక్కపల్లి, ఫిబ్రవరి 13 కుటుంబపోషణ కోసం పశు పోషణ రైతులు, పశువుల వ్యాపారుల వద్ద కూలీలు పనిచేస్తున్న తమను తగరపువలసకు చెందిన శేఖర్ అనే వ్యక్తి నమ్మించి, ఆధార్ కార్డులు తీసుకొని, ఇతర రాష్ట్రాలకు పశువులను అక్రమంగా తరలిస్తున్నాడని పలువరు బాధితులు శుక్రవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని పలు పశువుల సంతల్లో కూలీలుగా పనిచేస్తున్న దేవర నాగేశ్వరరావు, కె.దుర్గాప్రసాద్, బర్ల శ్రీను, డి.లక్ష్మణ్, కె.తాతాజీ, రామ్ ప్రసాద్ నేతృత్వంలో పలువురు నక్కపల్లి వచ్చిన నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావును కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. వారు ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం..

ఉమ్మడి విశాఖ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 150 మంది పలు పశువుల సంతల్లో దాదాపు పదేళ్ల నుంచి కూలీలుగా పనిచేస్తున్నారు. సంతల్లో రైతులు కొనుగోలు చేసిన పశువులను వాహనాల్లోకి ఎక్కించి సదరు రైతుల గ్రామాలకు తీసుకెళ్లి అప్పగిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ఈ నేపథ్యంలో తగరపువలసకు చెందిన శేఖర్ అనే వ్యక్తి వీరితో పరిచయం పెంచుకున్నాడు. ఇతను కొత్తవలస, పెదమానాపురంతోపాటు ఒడిశాలోని సంతల్లో పశువులను కొనుగోలు చేసి, ఇతర ప్రాంతాలకు తరలించమని వీరికి చెప్పేవాడు. ఇందుకు నిర్ణీత మొత్తాన్ని కూలి రూపంలో తీసుకొనేవారు. ఈ క్రమంలో వీరి ఆధార్ కార్డులను తీసుకొన్నాడు. వీటిని అడ్డంపెట్టుకొని భారీ ఎత్తున పశువులను కొనుగోలు చేస్తూ కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని కబేళాలకు తరలిస్తున్నాడు. కొంతకాలం తరువాత ఈ విషయం తెలుసుకొని, అతని వద్ద పని మానేశారు. తరువాత ఒక సంతలో పశువులను కొనుగోలు చేసి, మరో సంతలో మారుబేరానికి విక్రయించుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. దీంతో కక్షగట్టిన శేఖర్.. వీరు పశువులను రవాణా చేసే వాహనాలను తన అనుచరులతో అడ్డుకొనేవాడు. తనకు ఒక్కో వాహనానికి రూ.7-9 వేలు ఇవ్వాలని, లేకపోతే పోలీసులకు పట్టిస్తానని బెదిరించి డబ్బులు వసూలు చేసేవాడు. ఆధార్ కార్డులను దుర్వినియోగం చేస్తూ, పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్న శేఖర్, అతని ముఠాపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఇందుకు సంబంధించి కొన్ని ఆధారాలను డీఎస్పీకి, సీఐకి అందజేశారు. దీనిపై కేసు నమోదు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

# వైభవంగా శ్రీ కోదండ రామునికి లక్ష తలసి పూజ





క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలోనిశ్రీ పొట్టి శ్రీరాములు బజారులో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో శుక్రవారం ఎంతో వైభవంగా శ్రీ కోదండ రామునికి లక్ష తులసి పూజ నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీ కోదండరామ స్వామి వారిని, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారిని, శ్రీ సత్యనారాయణ స్వామి, శ్రీ లక్ష్మీ అమ్మవారిని, శ్రీ సరస్వతి అమ్మవారిని వివిధ రకాల పూలతో కన్నుల పండుగగా అలంకరించారు. మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో తులసీ దళాలను శుభ్రపరిచి స్వామివారికి అందజేశారు. మరి కొంతమంది మహిళా భక్తులు విష్ణు సహస్రనామ పారాయణాన్ని పఠించారు. లక్ష తులసి పూజ అనంతరం శ్రీ కోదండ రాముడిని భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం శ్రీ సత్యనారాయణ స్వామి వారి కళ్యాణం ఎంతో వైభవంగా జరిగింది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి, ఆలయ కమిటీ సభ్యులు, నగర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# దేవస్థానం తప్పిదం లేదు..



క్రైం కౌంటర్ న్యూస్ : ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 13‘చినవెంకన్ననూ వదల్లేదు’ శీర్షికన ‘ఆంధ్రజ్యోతి’లో గురువారం వచ్చిన కథనానికి ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ రాజా ఎస్వీ సుధాకరరావు స్పందిం చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రక టన విడుదల చేశారు. అందులో ఏం పేర్కొ న్నారంటే..

‘గతంలో ఆలయంలో ప్రభుత్వ ఆమోదం పొందిన కో--ఆపరేటివ్ డెయిరీలలో (విజయ, సంగం) నెయ్యి మాత్రమే కోటేషన్ పద్ధతిన వినియోగించేవాళ్లం. అనంతరం 2022, ఏప్రిల్ 25న దేవదాయశాఖ, కమిషనర్ కార్యాలయ మెమో ద్వారా టెండరు పద్ధతిన తక్కువ టెండరుదారుడికి నెయ్యి సరఫరా అవకాశంపై ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో తక్కువ టెండరు దారు వినాయక ఏజన్సీస్ (శ్రీవైష్ణవిడెయిరీ) నుంచి దేవస్థానం నెయ్యి కొనుగోలు చేసింది. ఏ ఉద్దేశ్యంతో ఈ పద్ధతి అమలు చేశారో అది వారికే తెలియాలి. టెండరుదారు సప్లై చేసే నెయ్యిని జాతీయ సంస్థ అయిన ఎన్‌ఏబీటీసీ ఎల్ వారిచే ఆమోదం పొందిన విజయవాడ అక్యురేట్ ల్యాబ్ క్యాలిటీ చెక్ చేసి స్వచ్ఛమైన దని సర్టిఫై చేసిన తర్వాతే వినియోగిస్తాం. ఆ సమయంలో ఎవరి వద్ద నుంచి ఏవిధమైన అభియోగాలు రాలేదు. తర్వాత ట్రస్ట్‌బోర్డు ఆమోదంతో శాఖ కమిషనర్ వద్ద ఉత్తర్వులు పొంది అతిపెద్ద కో--ఆపరేటివ్ డెయిరీ సంగం వారి వద్ద నుంచి గతంలో మాదిరిగా టెండర్ పద్ధతిన కొనుగోలు చేస్తున్నాం. భక్తులకు సౌకర్యాల కల్పన, పరిశుభ్రత విషయంలో సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన ఏపీ డాష్‌బోర్డులో రాష్ట్రంలోని ఏడు ప్రధాన ఆలయాల్లో ఒకసారి రెండోస్థానం, ప్రస్తుతం ప్ర?థమ స్థానంలో నిలిచింది. ఇక్కడ భక్తుడే భగవంతుడు.. అన్ని సౌకర్యాలను భక్తుల మనోభావాల ప్రకారం చేయడం ఆనవాయితీ. దాతలు, భక్తులు గమనించాల్సిన ముఖ్యవిషయం ఏమిటంటే అసలు నెయ్యి సరఫరాలో గతంలో ఉన్న రూల్స్‌ను ఎందుకు మార్చారు.? ఆ రూల్స్‌నే దేవాలయం అనుసరించాల్సి వచ్చింది. ఇందులో దేవస్థానం తప్పిదం ఏమీలేదు. భక్తులు, దాతల సహకారంతో నడుస్తున్న ఇటువంటి దేవస్థానాల్లో ఏ గోప్యత ఉండదు. ఎవరైనా ఈవో సమక్షంలో పరిశీలన చేసి తెలుసుకోవచ్చ’ని వివరించారు.

## ఆర్కే బీచ్‌లో మహా శివరాత్రి వేడుకలు

టీఎస్ఆర్ ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం నిర్వహణ



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 13**ఏటా మాదిరిగానే ఈ నెల 15న మహా శివరాత్రిని పురస్కరించుకుని టీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఆర్కే బీచ్‌లో మహా కుంభాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్టు కాకినాడ భారత యజ్ఞపీఠం ప్రతినిధి, ఉత్సవ నిర్వాహకులు రత్నాల చంద్రశేఖర్ తెలిపారు. సిరిపురంలోని టీఎస్ఆర్ బంగ్లాలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం భక్తులతో స్వయంగా పవిత్ర జలాలు, పండ్ల రసాలతో శివలింగానికి అభిషేకాన్ని టీఎస్ఆర్ చేయించనున్నట్టు వెల్లడించారు. ఉత్సవ కన్వీనర్, తెలుగు శక్తి అధ్యక్షుడు బీవీ రామ్ మాట్లాడుతూ విశాఖ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఈ ప్రాంతానికి ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం వాటిల్లకూడదన్న ఉద్దేశంతో ఏటా టీఎస్ఆర్ మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నారన్నారు. టీఎస్ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి ఎస్‌కే బాషా మాట్లాడుతూ భక్తులకు రుద్రాక్షలు, పసుపు తాళ్లు, ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఉదయం 9 నుంచి ఒంటి గంట వరకు మహా కుంభాభిషేకం, మధ్యాహ్నం హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సమావేశంలో పేడాడ రమణకుమారి, జీవీ రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.జిల్లాలోని అన్ని పాఠశాలలూ శనివారం యథావిధిగా పనిచేస్తాయని విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ తెలిపారు. మొంథా తుఫాన్ సమయంలో పాఠశాలలకు మూడు రోజులు సెలవు ఇచ్చారు. విద్యా సంవత్సరంలో పాఠశాలలు విధిగా 220 రోజులు పనిచేయాల్సి ఉంటుంది. తుఫాన్ సమయంలో సెలవులు ఇచ్చినందున...ఇప్పటికే రెండు నెలలు రెండు శనివారాలు పాఠశాలలు నిర్వహించారు. ఈ నెల కూడా రెండో శనివారం పాఠశాలలు పనిచేస్తాయని డీఈవో తెలిపారు.విశాఖపట్నం పోర్టు సెక్రటరీగా ఎం.శంకర్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మార్మగోవా పోర్టు సెక్రటరీగా పనిచేస్తున్న ఆయన్ను కేంద్ర పోర్టులు, నౌకా జల రవాణా శాఖ విశాఖపట్నం పోర్టుకు బదిలీ చేసింది. ముందుగా పోర్టు డిప్యూటీ చైర్మన్ రోష్ని అపరంజి కొరాటిని మర్యాదపూర్వకంగా కలిశారు.పంచాయతీ ఓటర్ల జాబితాల రూపకల్పన

కలెక్టరేట్ నుంచి సంబంధిత అధికారులకు సమాచారం

ఇంటింటికీ వెళ్లి కులాల వివరాలు సేకరించాలని ఆదేశం

వాటిని బట్టి రిజర్వేషన్‌ల ఖరారు

వచ్చే నెల 9న పంచాయతీల్లో తుది జాబితాలు ప్రదర్శనజిల్లాలోని 79 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటర్ల జాబితాల తయారీకి అధికారులు సన్నద్ధమయ్యారు. వచ్చే నెల తొమ్మిదో తేదీన పంచాయతీల వారీగా జాబితాలు ప్రదర్శించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నాలుగు రోజుల క్రితమే ఆదేశాలు జారీచేసింది. దీని ప్రకారం ఇంటింటికీ వెళ్లి సమగ్ర సమాచారం సేకరించాలని పంచాయతీ అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగం 79 గ్రామ పంచాయతీల ఓటర్ల వివరాలకు సంబంధించిన సాఫ్ట్ కాపీని జిల్లా పంచాయతీ విభాగానికి అందజేసింది. పూర్తి సమాచారంతో కూడిన జాబితాలను భీమిలి, పెందుర్తి నియోజకవర్గాల ఎన్నికల అధికారుల నుంచి తీసుకోవాలని డీపీవోకు జిల్లా యంత్రాంగం సూచించింది. బూత్‌ల వారీగా వివరాలు అందిన తరువాత గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను పంచాయతీ కార్యదర్శులకు సంబం?ధితమండల పరిషత్ అధికారులు ఇస్తారు. వాటి ప్రకారం పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి కులాల వివరాలు సేకరించాలని ఆదేశించారు. కులాల వివరాలు సేకరిస్తారు తప్ప ఉప కులం సమాచారం నమోదుచేయరు. కులాల వివరాల మేరకు ఆయా పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. ఈ వివరాలతో కూడిన ఓటర్ల జాబితా వచ్చే నెల తొమ్మిదో తేదీన పంచాయతీల వారీగా ప్రకటిస్తారు. పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల్లో గల ఓటర్ల వివరాలు కచ్చితంగా సేకరించాలని పంచాయతీల అధికారులకు జిల్లా పంచాయతీ అధికారులు స్పష్టం చేశారు. నగరానికి ఆనుకుని ఉన్న పలు పంచాయతీల్లో ఎక్కువమంది అపార్టుమెంట్లలో నివాసం ఉంటున్నారు. వారి వివరాలు కూడా నమోదుచేయాలని ఆదేశించారు.

## మా భూములు ఇవ్వం

**క్రైం కౌంటర్ న్యూస్ :** ఏలూరు రూరల్, ఫిబ్రవరి 13‘మా భూములు ఇవ్వం.. ప్రాణాలైనా అర్పిస్తాం.. నేవీ ఆయుధ డిపో నిర్మాణాన్ని అడ్డుకుంటాం’.. అంటూ కొయ్యలగూడెం మండల ప్రజలు గర్జించారు. నేవీ ఆయుధ డిపో నిర్మాణం నిలిపివేయాలని బలవంతపు భూసేకరణను విరమించా లని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్ వద్ద భోగిగూడెం, మంగపతిదేవి పేట, బర్కిత్ నగర్, రేగులకుంట, ఊట్లగూడెం గ్రామాల రైతులు, ప్రజ లు ధర్నా నిర్వహించారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, పలు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. వనజ, కృష్ణ చైతన్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య మాట్లాడుతూ భూములు ఇవ్వం అని తేల్చి చెబుతున్నా ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఆయుధ డిపో నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవడం పాలకుల నిరంకుశత్వానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బలవంతపు భూసేకరణ తక్షణం నిలపాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ వెట్రిసెల్విని కలిసి వినతి పత్రం అందజేశారు. రైతులు సంసాని కిశోర్, ఇళ్ళ శ్రీరామ మూర్తి, బలుసు నాగేశ్వరరావు, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై నిప్పులు చెరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**సాక్షాత్తు ముఖ్యమంత్రి పదవిలో ఉండి తిరుమల వెంకటేశ్వర స్వామిని రాజకీయాల కోసం ఉపయోగించడం చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మాత్రమే చెల్లింది అని కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు.తిరుమల లడ్డు విషయంలో కూటమి నాయకులు అందరు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారనీ వైఎస్ఆర్ సిపి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఈ లడ్డు విషయంపై వైయస్సార్సీపీ నాయకులు మాట్లాడితే వాళ్ళ ఇంటిపై దాడి చేయడం జైల్లో పెట్టించడం జరుగుతుంది. సుప్రీంకోర్టు సిట్ దర్యాప్తు చేసి లడ్డులో ఎటువంటి జంతువు కొవ్వు కలవలేదని రిపోర్ట్ ఇస్తే ఏదో ఒక రూపంలో పచ్చ మీడియా ద్వారా ప్రజలనీ నమ్మించాలని నానారకంగా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. మా గవర్నమెంటులో పనిచేసిన బోర్డు సభ్యులు ఇప్పుడు మీ ఎమ్మెల్యేలుగా గెలిచి బోర్డు సభ్యులుగా ప్రస్తుతం మీ గవర్నమెంట్లో కొనసాగుతున్నారు. వాళ్లకి తెలుసు ఏం జరిగిందో. కానీ వాళ్లు చెప్పినా వినకుండా తిరుమల లడ్డుని రాజకీయ లబ్ధి కోసం ఈ కూటమి ప్రభుత్వం ఉపయోగిస్తుందని

చెప్పారు. నేను బోర్డు మెంబర్ గా పనిచేశాను. ఎప్పుడు కులమతాలకు అతీతంగా, రాజకీయాలు దేవుడు సన్నిధిలో చేయకుండా సేవ చేయడం జరిగింది. కానీ ఈ కూటమి ప్రభుత్వం ఇప్పుడు వేంకటేశ్వర స్వామిని రాజకీయంగా వాడుకోవడం చేస్తున్నారు. దీన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామనీ పేర్కొన్నారు.కందుకూరు నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధికి చర్చకు రమ్మని మీరు అంటున్నారు. మీరు కందుకూరు పట్టణంలో డివైడర్లు వేసి, దానికి పచ్చ లైట్లు వేసి, పచ్చ తోరణాలు కట్టి ఇదే అభివృద్ధి అని మీరు ప్రచారం చేసుకుంటున్నారు.ఇదే అభివృద్ధి అయితే దీన్ని మేము స్వాగతిస్తున్నామనీ చెప్పారు. కందుకూరు పట్టణం లోని మంచినీటి సమస్య తీర్చింది దివంగత నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం లోనే కందుకూరుకు రామతీర్థం మంచి నీటిని తీసుకువచ్చింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గ హయంలో పూర్తి చేయడం జరిగిందనీ తెలియజేశారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి హయంలో ప్రతి గ్రామంలో శాశ్వత సచివాలయ భవన నిర్మాణాలు, రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను, ఎన్నో సంక్షేమ



పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం వైయస్సార్సీపి ప్రభుత్వం అని తెలిపారు.వేలకోట్లతో రామాయపట్నం పోర్టును 65% మా ప్రభుత్వంలోనే పూర్తి చేయడం జరిగింది. మిగతా పనిని మీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ముందుకు సాగిన పరిస్థితి లేదనీ స్పష్టం చేశారు.కందుకూరు నియోజకవర్గం లో రేషన్ మాఫియా ఏ విధంగా ఉందంటే రాష్ట్రంలో ఎక్కడ ఇటువంటి పరిస్థితులు లేవని అన్నారు.ఇక్కడ జరిగే మాఫియా మీద మీ పత్రికలే కుంకాలు పుంకాలుగా కథనాలు రాస్తున్నారనీ పేదల బియ్యం పక్కదారి పడుతుందని నేను ఎన్నోసార్లు తెలియజేశారని అన్నారు.దీనిని సరిచేసి పేదలకు బియ్యం అందిస్తారని అనుకుంటే ఎదురుదాడికి దిగుతున్నారు. ఇదంతా నీ కనుసన్నల్లో జరుగుచున్నది. మీ ఎన్ఫోర్స్మెంట్ డిటి మీ మిల్లు ఓనర్ మధ్య సంభాషణ నా ఫోన్ నుంచి ఇప్పుడే పంపిస్తున్నాను వినండి ఏవిధంగా రేషన్ మాఫియా అనేది ఈ నియోజకవర్గంలో జరుగుతుందో అర్థం అవుతుందనీ తెలియజేశారు.నియోజకవర్గంలో గవర్నమెంట్ మద్యం షాపులు ప్రతి మండలానికి రెండు మూడు షాపులు ఇస్తే ఈ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రెండు మూడు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. పేదల పక్షాన మా పోరాటం కొనసాగుతుందనీ వివరించారు. నియోజకవర్గంలో రేషన్ మాఫియా ఆపాల్సిందే గ్రావెల్ మాఫియా, లిక్కర్ మాఫియా, పేకాట శిబిరాలు ఆపాల్సిందే, నియోజకవర్గంలో ఎటువంటి అవినీతి జరిగినా ఎత్తిచూపుతామనీ వివరించారు. పేదల పక్షాన పోరాడుతాం వెనక్కి తగ్గేది లేదు అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడ్జెట్ ఆశలు నేడు రాష్ట్ర బడ్జెట్

పుష్కరాలకు కేటాయింపులుంటాయా..
పోలవరం పర్యాటకానికి నిధులిస్తారా?
డెల్టా ఆధునికీకరణ బిల్లుల మాటేమిటి..
చింతలపూడి చింత తీర్చుతారా..
కోకో సిటీ షురూ అయ్యేనా..
కొత్త ఉపాధి నిధులెంతో..
బోలెడన్ని ఆశలు పెట్టుకున్న జిల్లావాసులు




**క్రైం కౌంటర్ న్యూస్ :** ఏలూరు, ఫిబ్రవరి 13 సంక్షేమం.. అభివృద్ధి రెండు కళ్లుగా పాలన చేస్తున్న కూటమి ప్రభుత్వం గతేడాదే అన్ని పథకాలను గాడిన పెట్టింది. ప్రధానంగా నిధుల కొరతను అధిగమిస్తూ అన్ని శాఖలకు జవసత్వాలు కల్పించే దిశగానే అడుగులు వేస్తోంది. కేంద్రం సాయంతో పాటు.. రాష్ట్రం ఆర్థికంగా ఎదుగుదల అడుగులు వేస్తూనే.. అందరికి మొఖాల్లో వెలుగులు పంచేలా బడ్జెట్‌కు సిద్ధమైంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నేడు శాసనసభలో ప్రవేశపెట్టే బడ్జెట్‌పై జిల్లా యంత్రాంగం..పాలక వర్గాలు, ప్రజా ప్రతిని?ధులు బోలెడన్నీ ఆశలు పెట్టుకున్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ప్రధానంగా గోదావరి పుష్కరాలకు భారీగా నిధులుంటాయని భావిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టును పుష్కరాలకు ముందే పూర్తి చేయడంతో పాటు ఇక్కడ పర్యాటకంగా మరిన్ని వసతులు కల్పించాలని సీఎం చంద్రబాబు దృఢ సంకల్పంతో ఉన్నారు. ఈ క్రమంలో పోలవరానికి నిధుల కేటాయింపు భారీగానే ఉండే అవకాశం ఉంది. మరోవైపు డెల్టా ఆధునికీకరణకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడానికి అదనపు నిధులు కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఉద్యాన పంటల్లో ఏలూరు జిల్లాలో కోకో సిటీ చేయడానికి బడ్జెట్‌లో కేటాయింపులా ఉంటాయా? అన్న ఆసక్తి నెలకొంది.

పోలవరంలో టూరిజానికి అడుగులు పడేనా..

పోలవరం ప్రాజెక్టును కేంద్రం సాయంతో ఎట్టి పరిస్థితు ల్లోనైనా వచ్చే ఏడాది పుష్కరాలు నాటికి పూర్తి చేయాలని సంకల్పంతో చంద్రబాబు ఉన్నారు. అయితే పోలవరం పరిసరాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఇప్పటికే 15.25 ఎకరాలను రిసార్ట్స్ నిర్మాణానికి రాష్ట్రం కేటాయిం చింది. మరోవైపు ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం చేస్తామని సీఎం ప్రకటించారు.ఈ దరిమిలా పర్యాటకులకు స్వర్గధామంగా పోలవరం తీర్చిదిద్దాలంటే కనీసం రూ.500 కోట్లు అయినా కేటాయించాల్సి ఉంది.

పుష్కరాలకు నిధులు ఎంతిస్తారో..?

వచ్చే ఏడాది జూలైలో గోదావరి పుష్కరాలకు జిల్లా సమాయత్తం కావాల్సి ఉంది. గోదావరి పరీవాహక ప్రాం తంలోనే పలు మండలాల్లో 44 స్నానఘాట్‌లు ఏర్పాటు.. టెంపుల్ టూరిజం, ఇతర మౌలిక వసతుల కల్పన చేపట్టా ల్సి ఉంది. లక్షలాది మంది భక్తులు ఈ సారి పోటెత్తను న్నారు. దీంతో బడ్జెట్‌లో పుష్కర నిధులు భారీగా నిధులు విదిలింపు ఉంటుందా? అన్న ఆసక్తి నెలకొంది.

కొల్లేరు రెగ్యులేటర్లు మాటేమిటి..

కొల్లేరు ప్రక్షాళనలో భాగంగా పలుచోట్ల రెగ్యులేటర్లు నిర్మాణం చేయాలని దశాబ్దాల క్రితం నుంచి ప్రతిపాదన లున్నాయి. అయితే డ్రెయిన్ల ప్రక్షాళనకు నిధులేమి ఆటం కంగా ఉంది. ప్రధానంగా రూ.200 కోట్ల పైబడి ప్రతిపాదనలు జలవనరులశాఖ నుంచి వెళ్లాయి. ఈ నిధులపై కొల్లేరు వాసులు ఆశలు పెట్టుకుంటున్నారు.

కోకో సిటీ ప్రతిపాదన ఏం చేస్తారో?

జిల్లాలో కోకో విరివిగా సాగవుతోంది. ఇటీవల కోకో పండించే రైతులతో కలిసి కోకో కంక్లైవ్ నిర్వహించారు. జిల్లాలో 200 ఎకరాల్లో కోకో సిటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కోకో ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాల్సి ఉంటుంది. దీనికి కనీసం ఈ బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తారో ? అన్న ఆసక్తి నెలకొంది. ఇది ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టు కావడంతో రైతులు ఆసక్తి చూపుతున్నారు.

డెల్టా ఆధునికీకరణ బిల్లులు పెండింగే..

గత బడ్జెట్‌లో గోదావరి డెల్టా ఆధునికీకరణకు రూ.222 కోట్లు కేటాయించారు. తీరా పనులు ప్రారంభించినప్పటికి ఇంకా రూ.45 కోట్ల బిల్లుల పెండింగ్‌లో ఉన్నాయి. రూ.110 కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. అధికారులు అంచనాల ప్రకారం రూ.547 కోట్లతో ఆధునికీకరణ పనులకు ప్రతిపాదనలు తాజాగా పంపినట్టు సమాచారం. దీంతో ఈ బడ్జెట్‌లో నిధుల పెంపు ఉంటుందని ఆశిస్తున్నారు.

వీజీ రామ్ జీ పథకానికి నిధులెలా..

ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్తగా వీజీ రామ్ జీ పథకానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ నే పథ్యంలో 40శాతం రాష్ట్రం భరిస్తే కేంద్రం 60 శాతం నిధులు విదిలింపు ఉంటుంది. 100 రోజుల పనిదినాలను 125 పెంచాలని చూస్తున్నప్పటికి రాష్ట్ర భరించే నిధులు వాటాపైనే మన జిల్లాకు కేటాయింపులుంటాయి. మన జిల్లాకు ఈ పథ కం ఎంతో కీలకం. కేటాయింపులు ఏ రీతిన ఉంటాయో అన్న ఆసక్తి నెలకొంది.

# సినిమా



## నాతో సౌందర్య స్పెషల్ సాంగ్.

టాలీవుడ్ హాస్యనటుడు బాబు మోహన్ మాయలోడు సినిమా, అందులోని తన పాట సాధించిన అపూర్వ విజయం, అలాగే దివంగత నటి సౌందర్య సినీ రంగ ప్రవేశం వెనుక ఉన్న కొన్ని ఆసక్తికరమైన సంఘటనలను వివరించారు. తన సినీ కెరీర్‌లో 99% సినిమాలు తాను చూడలేదని చెప్పిన బాబు మోహన్, మాయలోడు సినిమాలోని ఒక పాట మాత్రం తనకు ఎంతో ప్రత్యేకమని, అది 365 రోజులు ఆడిందనే వార్త విని ఆశ్చర్యపోయానని తెలిపారు. ఒకానొక రోజు వేరే షూటింగ్ నిమిత్తం సారథి స్టూడియోలో ఉండగా, మాయలోడు సినిమా 365వ రోజు ఆడుతుందని, థియేటర్ వద్ద పెద్ద కటౌట్, సౌందర్యతో కలిసి తన చిత్రం కూడా ఉందని తెలిసి, స్వయంగా వెళ్లి చూశానని బాబు మోహన్ చెప్పారు. థియేటర్ వద్ద హౌస్‌ఫుల్ బోర్డు చూసి, 365 రోజులు ఆడుతున్న సినిమాకు హౌస్‌ఫుల్ ఎలా అని మేనేజర్‌ను ప్రశ్నించగా, మేనేజర్ చెప్పిన విషయం తనను ఆశ్చర్యపరిచిందని అన్నారు.ప్రేక్షకులు సుమారు 100 రోజుల నుండి ప్రతిరోజు ఉదయం టికెట్లు కొనుక్కుని, పాట వేసే సమయానికి వచ్చి, పాట చూసి వెళ్లిపోతుంటారని, లోపల కూర్చున్నవాళ్లు మాత్రమే సినిమా చూస్తారని మేనేజర్ వివరించారు. డాన్సర్ కాకపోయినా తాను నటించిన పాట అంత పెద్ద హిట్ అవ్వడం, ఇప్పటికీ పిల్లలు స్కూల్ డేస్‌లో ఆ పాటకు డ్యాన్స్ చేయడం తనకు ఆశ్చర్యం కలిగిస్తుందని బాబు మోహన్ పేర్కొన్నారు.మనవరాలి పెళ్లి సినిమా కోసం కోడి రామకృష్ణ , శ్యామ్ బాబు క్యూట్‌గా ఉండే అమ్మాయి కోసం వెతుకుతున్నారని తెలిసి, తాను సౌందర్యను చూడగానే ఈ అమ్మాయి భలే ఉంటుంది, ఇన్నోసెంట్ క్యారెక్టర్‌కు సరిపోతుంది, ముద్దుగా ఉంది అని భావించి, రెండు స్నాప్స్ తీసి స్వయంగా శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఇంట్లో ఇచ్చి వచ్చానని తెలిపారు. తిరుపతిలో మనవరాలి పెళ్లి షూటింగ్ జరుగుతుండగా, హరీష్ హీరోగా, తాను, కోట శ్రీనివాసరావు తండ్రీ కొడుకులుగా నటించిన ఆ సినిమాకు సౌందర్య ఎంపికయ్యారని అన్నారు. అయితే, మనవరాలి పెళ్లి సరిగా ఆడకపోయినప్పటికీ, ఆ సినిమా షూటింగ్ జరుగుతుండగానే ఆమె అమ్మోరు చిత్రానికి సెలక్ట్ అయ్యారని బాబు మోహన్ వెల్లడించారు. అమ్మోరు సినిమా ముందు రిలీజ్ అయ్యి బ్లాక్‌బస్టర్ హిట్ కావడంతో సౌందర్య స్టార్ హీరోయిన్‌గా మారారు. ఆ తర్వాత రాజేంద్రుడు గజేంద్రుడు, మాయలోడు సినిమాలు విడుదలయ్యాయి. మాయలోడు కంటే ముందు సౌందర్య స్టార్ కాదని, ఆ సినిమా తర్వాతే ఆమె ఒక సూపర్ హీరోయిన్ అయ్యారని బాబు మోహన్ అన్నారు.





## అవిసె గింజలతో చెడు కొలెస్ట్రాల్‌కు చెక్..

ముఖ్యంగా గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ, పెరుగుతున్న బరువును అదుపు చేయడంలోనూ ఇవి మ్యాజిక్ లా పనిచేస్తాయి. నేటి కాలంలో ఒత్తిడి, సరిగ్గా లేని ఆహారపు అలవాట్ల వల్ల వచ్చే కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి సమస్యలకు అవిసె గింజలు ఒక సహజ సిద్ధమైన మందుగా ఉపయోగపడతాయి. ప్రతిరోజూ కేవలం ఒక చెంచా అవిసె గింజలను మన ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో కలిగే ఆ ఐదు అద్భుతమైన మార్పులు ఏంటో తెలుసుకుందాం..

అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే ఆల్ఫా లైనోలిక్ యాసిడ్ (ూూూ) గుండె కండరాలను బలపరచడమే కాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాకుండా, వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. తక్కువ క్యాలరీలు ఉండే ఈ గింజలను ప్రతిరోజూ ఒక చెంచా పొడి రూపంలో లేదా స్మూతీలలో కలుపుకొని తీసుకోవడం వల్ల గుండె పదిలంగా ఉంటుంది.


మన శరీరంలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అవిసె గింజలు అద్భుతంగా పనిచేస్తాయని పలు పరిశోధనలు వెల్లడించాయి. ఇందులో ఉండే కరగని ఫైబర్ (పీచు పదార్థం) జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధక సమస్యతో బాధపడేవారు ఒక గ్లాసు నీటిలో నానబెట్టిన అవిసె గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది మెటబాలిజం రేటును పెంచి, శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది.

బీపీ లేదా హైపర్ టెన్షన్ తో సతమతమయ్యే వారు ప్రతిరోజూ అవిసె గింజలను తీసుకోవడం శ్రేయస్కరం. ఇది సిస్టోలిక్, డిస్టోలిక్ బ్లడ్ ప్రెషర్ రెండింటినీ అదుపులో ఉంచుతుంది. ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో ఒక టేబుల్ స్పూన్ లేదా రాత్రి డిన్నర్ సమయంలో వీటిని ఆహారంతో పాటు తీసుకోవచ్చు. క్రమం తప్పకుండా వాడటం వల్ల రక్తపోటు సహజంగానే అదుపులోకి వస్తుంది.

వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారికి అవిసె గింజలు ఒక ఉత్తమ ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల వీటిని తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనివల్ల పదే పదే ఆకలి వేయదు, తద్వారా అతిగా తినడం తగ్గుతుంది. బరువు నిర్వహణలో ఉన్నవారు సలాడ్లు, చపాతీలు లేదా యోగార్ట్ లో వీటి పొడిని వేసుకొని తీసుకోవచ్చు.

షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి, ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి అవిసె గింజలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని పొడి రూపంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా ఉంటాయి. యోగార్ట్ లేదా పన్నీర్ వంటి ప్రోటీన్ ఆహారంతో కలిపి వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సున్నితత్వం పెరుగుతుంది. ఇందులో ఉండే లిగనన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి.

అవిసె గింజలు మన ఆరోగ్యానికి ప్రకృతి ప్రసాదించిన వరం. అయితే వీటిని నేరుగా తినడం కంటే వేయించి లేదా పొడి చేసి తీసుకోవడం వల్ల పోషకాలు శరీరానికి మెరుగ్గా అందుతాయి. చపాతీ పిండిలో లేదా కూరల్లో కూడా వీటి పొడిని వాడుకోవచ్చు.



## ప్రతీరోజూ 4 గుడ్లు తిన్నారనుకోండి..

ఆరోగ్యకరమైన జీవనశైలికి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వివరించారు. ఫ్యాటీ లివర్ సమస్య నివారణకు వెజిటేరియన్ డైట్ మంచిదని, అయితే ఇడ్లీ, పాలిష్డ్ రైస్ లాంటి కార్బోహైడ్రేట్లు సమస్యను పెంచుతాయని తెలిపారు. మిల్లెట్స్ మేలు చేస్తాయి. నాన్-వెజిటేరియన్‌లో ఫిష్, గుడ్లు ఫ్యాటీ లివర్‌కు తక్కువ కారణమని, రెడ్ మీట్ అస్సలు ముట్టుకోవద్దన్నారు. గుడ్ల విషయానికి వస్తే, పచ్చసొనలో కొలిన్(ఫ్యాటీ లివర్‌ను నివారిస్తుంది), కండరాలను రక్షించే పదార్థాలు ఉన్నందున, రోజుకు నాలుగు పచ్చసొనలు తినడం వల్ల ఎలాంటి హాని లేదన్నారు. సగటున 70 కిలోల వ్యక్తికి రోజుకు 70 గ్రాముల ప్రొటీన్ అవసరం. పప్పులు, మొలకలు, బీన్స్, ఫిష్, చికెన్, యోగర్ట్ మంచి ప్రొటీన్ వనరులు.

ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని డాక్టర్ గట్టిగా సూచించారు. అధిక కార్బోహైడ్రేట్లు, సోడియం, ప్రిజర్వేటివ్స్, కలరింగ్ ఏజెంట్స్ వల్ల గట్ మైక్రోబయోమ్ దెబ్బతిని, లివర్ డ్యామేజ్ అవుతుందన్నారు. ముఖ్యంగా పిల్లలకు ప్రాసెస్డ్ ఫుడ్ అలవాటు చేయరాదని, పాఠశాలల పరిసరాల్లో ఫాస్ట్ ఫుడ్‌ను నిషేధించాలని పిలుపునిచ్చారు. 150 నిమిషాల మోడరేట్ వ్యాయామం వారానికి తప్పనిసరి అని తెలిపారు. ఆర్గానిక్ ఆహారం, తాజా కూరగాయలు, బెర్రీలు, బ్రకోలీ, బీట్రూట్ వంటి వాటిని తీసుకోవడం ద్వారా గట్ ఆరోగ్యాన్ని మంచిగా ఉంటాయన్నారు.

సప్లిమెంట్లు, కలుషిత ఆహారం

విటమిన్ డీ, బీ12, ఫోలిక్ యాసిడ్ వంటి కొన్ని సప్లిమెంట్లు హానికరం కాదని, ముఖ్యంగా వెజిటేరియన్లకు బి12, ఫోలిక్ యాసిడ్ లోపాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సహజమైన, పౌష్టికాహారం తీసుకుంటే సప్లిమెంట్ల అవసరం పెద్దగా ఉండదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మార్కెట్లో లభించే కూరగాయలు, పాలు, గుడ్లు, పండ్లలో కలుషితాలు, పురుగుమందులు అధికంగా ఉన్నాయని, ఇది సమాజం ఎదుర్కొంటున్న పెద్ద సవాలు అని, ఆర్గానిక్ ఆహారం వైపు మళ్లడం కష్టమైనప్పటికీ, దాని ప్రాముఖ్యతను గుర్తించాలన్నారు.

## టీమ్ ఇండియాకు మళ్లీ వరల్డ్ కప్?

జింబాబ్వే క్రికెట్ జట్టు సృష్టించిన సంచలనం ఇప్పుడు భారత క్రికెట్ అభిమానుల్లో కొత్త జోష్ నింపుతోంది. తాజాగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో పటిష్టమైన ఆస్ట్రేలియాను జింబాబ్వే మట్టికరిపించడం కేవలం ఒక గెలుపు మాత్రమే కాదు, అది భారత్‌కు ఒక శుభసూచకమని విశ్లేషణలు మొదలయ్యాయి. గతంలో జింబాబ్వే జట్టు ఆసీస్‌పై విజయం సాధించిన ప్రతిసారీ, ఆ టోర్నీలో భారత జట్టు విశ్వవిజేతగా నిలవడం ఇప్పుడు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గూగుల్ ఇండియా సైతం ఈ అరుదైన గణాంకాలను విశ్లేషిస్తూ భారత్‌కు కలిసొచ్చే అంశాలను ప్రస్తావించడంతో సోషల్ మీడియాలో ఈ చర్చ జోరందుకుంది.

చరిత్రను ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే, 1983 వన్డే ప్రపంచకప్‌లో కపిల్ దేవ్ సారధ్యంలోని భారత్ ఛాంపియన్‌గా నిలవడానికి ముందు, గ్రూప్ దశలో జింబాబ్వే ఆస్ట్రేలియాను ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సరిగ్గా అదే సీన్ 2007 టీ20 ప్రపంచకప్‌లోనూ రిపీట్ అయ్యింది. అప్పట్లో కూడా జింబాబ్వే చేతిలో ఆసీస్ చిత్తు కాగా, చివరకు ధోనీ సేన కప్పును ముద్దాడింది. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ (ూఖ) నేతృత్వంలోని టీమ్ ఇండియా బరిలో ఉండగా, మళ్ళీ అదే సీన్ రిపీట్ కావడం అభిమానుల్లో కప్పు గెలుస్తామనే ధీమాను పెంచుతోంది.

క్రికెట్ అనేది కేవలం ఆట మాత్రమే కాదు, ఇక్కడ సెంటిమెంట్లు మరియు గణాంకాలకు కూడా చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ప్రస్తుతం స్కై సేన అద్భుతమైన ఫామ్‌లో ఉండటం, దానికి తోడు జింబాబ్వే అందించిన ఈ 'లక్కీ ఫ్యాక్టర్' తోడవ్వడంతో భారత అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఆస్ట్రేలియా లాంటి దిగ్గజ జట్టును జింబాబ్వే ఓడించడం అనేది టోర్నీ సమీకరణాలను మార్చడమే కాకుండా, భారత్‌కు ఒక సానుకూల వాతావరణాన్ని సృష్టించిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ అద్భుతమైన యాదృచ్ఛికం మరోసారి నిజమైతే భారత్ మూడోసారి పొట్టి ఫార్మాట్‌లో కింగ్‌గా అవతరించడం ఖాయం.

ఈ అరుదైన సెంటిమెంట్‌ను చూస్తుంటే, కాలం మళ్ళీ వెనక్కి వెళ్తున్నట్లు అనిపిస్తోందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. కేవలం అదృష్టం మీద మాత్రమే కాకుండా, భారత జట్టు ప్రదర్శన కూడా ఈసారి చాలా బలంగా ఉండటం జట్టుకు ప్లస్ పాయింట్‌గా మారింది. 1983 మరియు 2007 నాటి మ్యాజిక్ 2026లో కూడా నిజమైతే, భారత క్రికెట్ చరిత్రలో ఇదొక మర్చిపోలేని అధ్యాయంగా మిగిలిపోతుంది. జింబాబ్వే విజయం టీమ్ ఇండియాకు కిరీటాన్ని తెచ్చిపెడుతుందో లేదో తెలియాలంటే టోర్నీ ముగిసే వరకు వేచి చూడాల్సిందే.




## రాజస్థాన్ రాయల్స్ కొత్త బాస్ 'రియాన్ పరాగ్..

ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఆసక్తికరమైన మార్పులకు రాజస్థాన్ రాయల్స్ (==) శ్రీకారం చుట్టింది. జట్టు నూతన సారథిగా యువ బ్యాటర్ రియాన్ పరాగ్‌ను నియమిస్తున్నట్లు ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. గత సీజన్‌లో సంజూ శాంసన్ గైర్హాజరీలో కొన్ని మ్యాచులకు విజయవంతంగా కెప్టెన్సీ వహించిన పరాగ్, ఇప్పుడు పూర్తిస్థాయిలో జట్టును నడిపించనున్నాడు. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిన రాయల్స్ యాజమాన్యం, పరాగ్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా రాజస్థాన్ రాయల్స్ ఒక ప్రత్యేకమైన పోస్టర్‌ను విడుదల చేసి గత స్మృతులను నెమరువేసుకుంది. దివంగత లెజెండ్ షేన్ వార్న్ నుంచి మొదలుకొని రాహుల్ ద్రవిడ్, షేన్ వాట్సన్, అజింక్యా రహానే, స్టీవ్ స్మిత్ మరియు సంజూ శాంసన్ వరకు జట్టును నడిపించిన దిగ్గజాల పేర్లను అందులో ప్రస్తావించింది. ఈ మహామహుల సరసన ఇప్పుడు రియాన్ పరాగ్ చేరడం విశేషం. పాత తరం అనుభవం నుంచి కొత్త తరం దూకుడు వరకు జట్టు ప్రయాణం సాగిన తీరును ఈ పోస్టర్ అద్దం పడుతోంది. గతేడాది వరకు జట్టుకు వెన్నుముకగా నిలిచిన సంజూ శాంసన్ నిష్క్రమణ అభిమానులను కొంత ఆశ్చర్యానికి గురిచేసింది. ట్రేడింగ్ విండోలో భాగంగా సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లడంతో రాజస్థాన్ కొత్త కెప్టెన్ కోసం అన్వేషణ మొదలుపెట్టింది. గత కొన్ని సీజన్లుగా నిలకడైన ప్రదర్శనతో పాటు, 2025 సీజన్‌లో తాత్కాలిక కెప్టెన్‌గా పరాగ్ చూపిన పరిణతి అతని వైపు మొగ్గు చూపేలా చేసింది. అస్సాం నుంచి వచ్చి ఐపీఎల్ జట్టుకు కెప్టెన్ కావడం పరాగ్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

రియాన్ పరాగ్ నియామకంతో రాజస్థాన్ రాయల్స్ ఒక కొత్త శకంలోకి అడుగుపెట్టినట్లయింది. యువ ఆటగాళ్లకు పెద్దపీట వేసే రాయల్స్ సిద్ధాంతానికి పరాగ్ ఎంపిక సరైన ఉదాహరణగా నిలుస్తుంది. మైదానంలో దూకుడుగా ఉండే పరాగ్, సీనియర్ ఆటగాళ్లను ఎలా సమన్వయం చేసుకుంటాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాబోయే సీజన్‌లో తనదైన శైలిలో జట్టును ప్లే ఆఫ్స్‌కు చేర్చి, రెండోసారి ట్రోఫీని గెలవడమే లక్ష్యంగా పరాగ్ సేన బరిలోకి దిగనుంది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com